## సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



చెన్నారావుపేట: ధరణి వచ్చిన తర్వాతే రైతుల జీవితాలు బాగుపడ్డాయి. మా భూములకు వచ్చిన ఢోకా ఏమీ లేదు. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ధరణి పోర్టల్ తీసుకువచ్చారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను ఒకేచోట ఉంచి, భూముల నిర్వహణ అధికారుల చేతుల్లోంచి తీసివేయడంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే కష్టాలు పోయాయి. రైతులు వచ్చి వేలిముద్ర వేస్తే గానీ భూమి పట్టా మార్పిడి జరుగదు. ఈ పరిస్థితి తెచ్చిన సీఎం కేసీఆర్‌కు రైతులందరం రుణపడి ఉంటాం. రైతులకు ధరణితోనే రైతుబంధు, రైతుబీమా వంటి అనేక ప్రయోజనాలు వచ్చాయి. సీఎం కేసీఆర్ ధరణితో భూములకు భద్రత కల్పించారు.

***- లాలునాయక్, రైతు, చెన్నారావుపేట***

## ఏ రైతైనా మూడు గంటలు కోరుకుంటడా?



ఖానాపురం: సీఎం కేసీఆర్ వ్యవసాయానికి ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే 3గంటల కరెంటు ఇస్తామంటున్నరు. ఇది ఏ రైతైనా కోరుకుంటడా? రైతులను ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే. గతంలో కాంగ్రెస్ పాలనలో నిత్యం కరెంటు కోతలే ఉండేవి. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే పట్టించుకునే దిక్కు ఉండేది కాదు. కరెంటు కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసేవాళ్లం. పదేండ్లుగా రైతులందరూ రాత్రి కంటి నిండ నిద్రపోతున్నరు. ఎప్పుడు అవసరరమైతే అప్పుడే మోటర్లతో నీళ్లు పారించుకుంటున్నరు. మూడు గంటల కరంటుతో ఎకరం కూడా పండదు. 10 హెచ్‌పీ మోటారుకు రైతులకు లక్షకు పైగా ఖర్చు అయితది.

***- వల్లెపు శ్రీనివాస్, రైతు, పెద్దమ్మ గడ్డ, ఖానాపురం మండలం***



## బీజేపీకి మాజీ ఎంపీపీ గటిక రాజీనామా

నెక్కొండ, నవంబర్ 26: మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ బీజేపీకి ఆదివారం రాజీనామా చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఎవరినైతే నమ్ముకుని బీజేపీలో చేరానో ఆయన కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు పెట్టుకొని తనతోపాటు ఇతర నాయకులను మోసం చేసి, ఎవరికీ చెప్పకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు బీసీలకు టికెట్ కేటాయిస్తామని, తనకే టికెట్ ఇస్తామంటూ పదిరోజులు నమ్మించి మోసం చేశారని తెలిపారు. రెండు రోజుల్లో భవిషత్ ప్రణాళిక ను సిద్ధం చేసుకొని ప్రకటిస్తానని చెప్పారు.

## బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, నవంబర్ 26: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని ఖాదర్‌పేట సమీపంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన వినోద్ నెక్కొండ వైపు నుంచి చెన్నారావుపేటకు వస్తుండగా ఎరుకల ప్రశాంత్ ఎదురు వెళ్లాడు. రెండు బైకులు ఢీకొనగా ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయాయి. వినోద్‌ను నర్సంపేట ఏరియా హాస్పటల్‌కు తరలించగా వినోద్‌ను వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.

## ఓటమి భయంతోనే..

### బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ యత్నం

చెన్నారావుపేట, నవంబర్ 26: కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని బీఆర్ఎస్ నాయకుడు తూటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని అక్కల్‌చెడలో పెద్ది ఇంటింటా ప్రచారంలో భాగంగా గ్రామ బొడ్రాయి వద్ద పూజలు చేస్తుండగా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుపడ్డారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కార్యకర్తలకు నడుమ ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే పెద్ది గొడవలు వద్దని కార్యకర్తలకు సర్ది చెప్పారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లి ప్రచారాన్ని కొనసాగించారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఓటమి భయంతోనే దొంతి వర్గీయులు ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



గులాబీ కండువా కప్పుతున్న సత్యనారాయణ

నర్సంపేట రూరల్, నవంబర్ 26: మండలంలోని గురిజాల గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్శ కోటిలింగం, జక్కుల రాజుతోపాటు మరి కొందరు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, మచ్చిక నర్సయ్యగౌడ్, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, చిన్నపెల్లి నర్సింగం, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు, అల్లి రవి ఉన్నారు.



నర్సంపేట: 8వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



నర్సంపేట: కమలాపురంలో ఓటు అడుగుతున్న నాయకులు



నర్సంపేట: దుగ్గొండి రాజ్యతండాలో..



నర్సంపేట రూరల్ : లక్నేపల్లిలో ప్రచారం

# అభివృద్ధిని చూసి 'పెద్ది'ని ఆశీర్వదించాలి

### కారు గుర్తుకు ఓటు వేయాలి

### ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 26: నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నంటినీ ఎమ్మెల్యే పెద్ది పూర్తి చేశారని తెలిపారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేయించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే నర్సంపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మాప్రసాద్, జుర్రు రాజు, చంద్రమౌళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో జోరుగా ప్రచారం

నర్సంపేట రూరల్: మండలంలో బీఆర్ఎస్ శ్రేణు ప్రచారం ఆదివారం జోరుగా కొనసాగింది. కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మండలంలోని గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమతా సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలతా రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీఆర్ఎస్ బీసీ సెల్ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, అర్శనపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మాదన్నపేటలో సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబుగౌడ్, ఉప సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి ప్రచారం చేపట్టారు. కమ్మపల్లిలో జడ్పీటీసీ కోమాండ్ల జయ, సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, ఎంపీటీసీ వల్లుబెల్లి విజయా ప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. లక్నేపల్లిలో సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీ పరాచికపు శ్యాంసుందర్, ఉప సర్పంచ్ పరాచికపు సంతోష్, పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాత్కాల కొమ్మాలు, బారపాక భాస్కర్, గొడిశాల అశోక్, మాజీ ఎంపీటీసీ పిండి నరేందర్, దిలీప్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో పోస్టర్‌ను ప్రజలకు అందించి అమూల్యమైన ఓటుకు బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే పెద్దికి వేయాలని కోరారు. నర్సింగాపురంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య వీరన్న, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ముఖ్యనాయకులు కందగట్ల నరేందర్, రమేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఆకులతండాలో మాజీ సర్పంచ్ కిషన్, ముఖ్య నాయకులు ధారావత్ విజయ్‌కుమార్, పాశికంటి శంకర్‌లింగం, కూకట్ల రవి, బోయిని సమ్మాలు, కుమారస్వామి ఆధ్వర్యంలో ఇళ్లిళ్లు తిరుగుతూ ప్రచారం చేపట్టారు. చిన్న గురిజాలలో సర్పంచ్ గడ్డం సుజాతా రాజు, బక్కయ్య, చేరాలు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



నర్సంపేట రూరల్ : మాధన్నపేటలో ఇంటింటా ప్రచారం



నర్సంపేట రూరల్ : గురిజాలలో ప్రచారం

### ఇంటింటికీ గులాబీ సైన్యం

ఖానాపురం: మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోరుతూ గులాబీ సైన్యం ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లలో రాష్ట్రానికి చేసిన అభివృద్ధితోపాటు ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పాకాల ఆయకట్టు రైతులు పెద్దికి కృతజ్ఞతగా ఓటు వేసి, మండలంలోని భారీ మెజారిటీ ఇచ్చి రుణం తీర్చుకుంటామంటున్నారు.




నర్సంపేట: వెంకటాపురంలో బీఆర్ఎస్ ప్రచారం



నర్సంపేట రూరల్ : ఆకులతండాలో ఇంటింటా ప్రచారం



నర్సంపేట రూరల్ : ముగ్దుంపురంలో..



ఖానాపురం: మంగళవారిపేటలో..



నర్సంపేట: దుగ్గొండి మండలం చలపర్తిలో..